వాహన విడి భాగాల వేలం

సుబేదారి, అక్టోబర్ 3 : పోలీసు కమిషనరేట్‌కు చెందిన వాహనాల పాత విడి భాగాలు, టైర్లు, బ్యాటరీలను ఈ నెల 5న వేలం వేస్తున్నట్లు సీపీ అంబర్ కిశోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు సిటీ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్‌లో హాజరుకావాలని సూచించారు. అలాగే, కమిషనరేట్‌లో జోనల్ స్థాయి పోలీసు డ్యూటీ మీట్ పోటీలను సీపీ ప్రారంభించారు. కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫొటో, వీడియోగ్రఫీ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదనపు డీసీపీ రవి పాల్గొన్నారు.

డెయిరీ సభ్యులకు రూ. 11 కోట్ల బోనస్

భీమదేవరపల్లి, అక్టోబర్ 3 : ముల్కనూరు మహిళా సహకార డెయిరీ సభ్యులకు రూ. 11.57కోట్ల బోనస్ పంపిణీ చేసినట్లు అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ వెల్లడించారు. గురువారం డెయిరీ ప్రధాన కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ముల్కనూరు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల్లో పాలు పోస్తున్న 203 గ్రామాల్లోని 17,612 మంది సభ్యులకు వారి అకౌంట్లలో బోనస్ జమ చేసినట్లు పేర్కొన్నారు. డెయిరీ జీఎం మారుపాటి భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

చేనేత కార్మికులకు రూ.23లక్షల త్రిఫ్ట్ ఫండ్

కమలాపూర్, అక్టోబర్ 3 : మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వద్ద 47 మంది చేనేత కార్మికులకు రూ.23.76లక్షల త్రిఫ్ట్ ఫండ్‌ను పంపిణీ చేసినట్లు చేనేత సంఘం అధ్యక్షుడు పోరండ్ల కృష్ణప్రసాద్ గురువారం తెలిపారు. అలాగే, కార్మికుడు చిందం అశోక్ మృతిచెందగా, అతడి కుటుంబానికి రూ.5లక్షల బీమా డబ్బులను అందజేసినట్లు వెల్లడించారు. బ్యాంకు మేనేజర్ శ్యాం, జీఎం రియాజ్, సిబ్బంది ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం

ధర్మసాగర్/హనుమకొండ, అక్టోబర్ 3 : మండలంలోని దేవునూర్ గ్రామానికి చిట్యాల నితిన్ ఎంబీబీఎస్ సీటు సాధించాడు. విద్యార్థికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్థికసాయం అందజేశారు. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన కొమురయ్యకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 2.50లక్షల ఎల్వోసీని కుటుంబ సభ్యులకు హనుమకొండలోని నివాసంలో కడియం అందజేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ చేయునది ఏమనగా నా క్లయింట్ అగు బి. రాజేశ్వర్ రావు, తండ్రి: వెంకట్రావు, వయస్సు: 53 సం॥రాలు, వృత్తి : వ్యాపారం, నివాసం: ఇ. నెం. 2-7-123, భవాణి నగర్, హనుమకొండ జిల్లా గారు తేది. 24-09-2024 రోజున ములుగు రోడ్డు నుండి భవాణి నగర్‌కు బైక్ పై వస్తుండగా ఒరిజినల్ రిజిష్టర్ డాక్యుమెంట్ నెం. 15829 / 1989 మరియు 15830 / 1989, ప్లాటు నెం. 54 మరియు 55, సర్వే నెం. 51 లో విస్తీర్ణం 534 చ॥గ॥ల స్థలము సహేబ్‌నగర్, కుర్దు గ్రామము, హైయత్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంకు చెందిన పై ఒరిజినల్ దస్తావేజు మార్గ మధ్యలో పోయినవి. ఈ డాక్యుమెంట్ మార్గ మధ్యలో పోయినందున ఇట్టి డాక్యుమెంట్ వెతికిన దొరకనందున, ఒక వేళ ఎవ్వరికైన దొరికినచో నా క్లయింటుకు అందజేయగలరు. లేదా ఈ క్రింది తెలిపిన నా చిరునామకు అందజేయగలరు. కావున తగిన పారితోషికము ఇవ్వబడును.

(నా క్లయింట్ ఆదేశానుసారము ఈ బహిరంగ ప్రకటన ఇవ్వడమైనది).

ఇట్లు **పి. శివకుమార్,** న్యాయవాది
ఇ.నెం. 1-7-276/1, రోడ్డు నెం.9 అడ్వకేట్స్ కాలనీ, హనుమకొండ జిల్లా. సెల్: 9000901998.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DASARA OFFER

★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.

NT-333073

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఘనంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

- ఊరూరా కొలువుదీరిన అమ్మవారు
- ఆలయాలు, మండపాల్లో ప్రత్యేక పూజలు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 3 : జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఊరూరా ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారిని ప్రతిష్ఠించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ దేవాలయంతోపాటు చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయం, పద్మాక్షి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి-నీలిమ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళీ ఆలయంలో ఈవో శేషుభారతి, సూపరిటెండెంట్ విజయకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వేయిస్తంభాల గుడిలో యాగశాలలో మహా చండీయాగం నిర్వహించారు. 9 రోజుల పాటు సీఎంఆర్ గ్రూప్స్ సౌజన్యంతో నిత్యాన్నదానం, సాయంకాలం బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వర్తించనున్నట్లు గంగు ఉపేంద్రశర్మ పేర్కొన్నారు. భక్తులకు రుద్రేశ్వరీదేవి సేవా సమితి అధ్యక్షుడు కోన శ్రీకర్, ఉత్సవ విగ్రహదాత పల్లం రమేశ్, కౌటిల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీమాన్, తోట పవన్, నాయిని లక్ష్మారెడ్డి, రావుల మధు, పులి రజినీకాంత్, సుదర్శన్ సేవలందించారు. అలాగే, సిద్ధేశ్వరాలయంలో ఈ నెల 12న నిర్వహించే రావణవధ కార్యక్రమం పోస్టర్‌ను ఎమ్మెల్యే నాయిని ఆవిష్కరించారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు రావుల సుదర్శన్, సాంబరాజు రాజ్‌కుమార్, చీకటి ప్రకాశ్, పారుపల్లి రవి, రాజారావు పాల్గొన్నారు. పద్మాక్షి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వేంకటేశ్వర్లు, ఆలయ అభివృద్ధి కార్యకర్త ముక్కా ప్రకాశ్, సంతోష్ పాల్గొన్నారు. కాగా, సిద్ధేశ్వరాలయంలో మొదటి రోజు అమ్మవారికి అభిషేకంతో పాటు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించినట్లు అర్చకుడు సిద్ధేశుని రవికుమార్ తెలిపారు. ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థానంలోని భ్రమరాంబికాదేవి 'శైలపుత్రి' అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉపప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకుడు ఐనవోలు మధుకర్ శర్మ, పాతర్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు నరేశ్‌శర్మ, భానుప్రసాద్ శర్మ, మధు శర్మ, దేవేందర్, గట్టు పురుషోత్తమ శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్, అర్చకుడు ఉప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, మండల కేంద్రంలో కేజీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహాన్ని అర్చకుడు ఐనవోలు కార్తీక్ శర్మ ప్రతిష్ఠించారు. అనంతరం ఎనిమిది మంది సభ్యులు దీక్ష స్వీకరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్, ఉపాధ్యక్షుడు రాజు, కార్యదర్శి శేఖర్, సహాయ కార్యదర్శి వీరేశ్, ముఖ్య సలహాదారుడు సంతోష్‌కుమార్, సభ్యులు నవీన్, అనిల్, సంతోష్, దినేశ్, రఘు, రమేశ్, రాజశేఖర్, పాషా, రాజు, సుభాన్ ఉదయ్, రియాజ్, విఘ్నేశ్, కార్తీక్, రాజు, రవితేజ, చింటు పాల్గొన్నారు. ఎల్కతుర్తితో పాటు కమలాపూర్ మండల ఉప్పల్ గూడూరు, శనిగరం, మర్రిపెల్లిగూడెం తదితర గ్రామాల్లో దుర్గాదేవి మండపాల్లో కొలువుదీరింది. ఉప్పల్‌లో కురుమ కులస్తులు దుర్గామాతను రామాలయం నుంచి మండపానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. కులపెద్ద బండారి శ్రీనివాస్, ప్రెసిడెంట్ కొనుపుల రాంచందర్, కట్టమల్లు, పున్నం చందర్, సదానందం, హర్షవర్ధన్, కుమార్ పాల్గొన్నారు. కడిపికొండలోని గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టితో చేసిన కాళికామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. జనాకర్షణ కోసం దుర్గాదేవి అవతారమైన కాళికామాత రూపాన్ని ప్రత్యేకంగా తయారు చేయించినట్లు పూజారి జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ తెలిపారు.

హనుమకొండ చౌరస్తా : వేయిస్తంభాల గుడిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తదితరులు

ఐనవోలు : మండల కేంద్రంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారు

హనుమకొండ : సిద్ధేశ్వరాలయంలో..

మడికొండ : కడిపికొండలో కాళికామాతకు పూజలు

ప్రాణహాని ఉంది.. కాపాడండి

మాజీ సర్పంచ్ శ్రీరాంరెడ్డి ఆవేదన

దామెర, అక్టోబర్ 3 : మండల కేంద్రంలో అక్రమ వెంచర్లు చేస్తున్న వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. కొద్దికాలంగా దామెర శివారులో ప్రభుత్వ అనుమతులు లేకుండా కొంత మంది వ్యక్తులు అక్రమ వెంచర్లను చేస్తుండగా అధికారులు వాటిని తొలగిస్తున్నారు. ఈ క్రమంలో దామెరకు చెందిన మేరుగు కుమారస్వామి తనను భయభ్రాంతులకు గురి చేస్తూ నీ వల్లే వెంచర్లలో హద్దులను అధికారులు తొలగిస్తున్నారని, నీ అంతు చూస్తానని బెదిరిస్తున్నాడన్నారు. పోలీసులు రక్షణ కల్పించి కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

సింగరాజుపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

దామెర, అక్టోబర్ 3 : మండలంలోని సింగరాజుపల్లిలో ఆర్థిక ఇబ్బందులు, మానసిక పరిస్థితి సరిగా లేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై కొంక అశోక్ గురువారం తెలిపారు. ఆకుల మురళి (65) కొద్దికాలంగా ఆర్థిక, మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. గ్రామ సమీపంలో ఉండే చేతబావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి నిరసన

ధర్మసాగర్, అక్టోబర్ 3 : ప్రియుడి ఇంటి ప్రియురాలు నిరసన వ్యక్తం చేసిన ఘటన మండలంలోని ధర్మాపురం గ్రామంలో గురువారం వెలుగు చూసింది. రంగశాయిపేట రాంగోపాల్‌పూర్‌కు చెందిన ఓ యువతి ధర్మాపురం గ్రామానికి చెందిన గై సంతోష్ ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి ఇప్పుడు నిరాకరించడంతో ఆ యువతి, ఆమె తల్లి అతడి ఇంటి వద్ద నిరసనకు దిగింది.

వ్యవసాయ మోటర్ల చోరీ

దామెర, అక్టోబర్ 3 : మండలంలోని ల్యాదెళ్ల శివారులో వ్యవసాయ మోటర్లు చోరీకి గురయ్యాయి. గ్రామానికి చెందిన తొర్రి ఐలయ్య, కాగితాల తానీషాకు గ్రామ శివారులో పంట భూములు ఉన్నాయి. గురువారం తెల్లవారు జామున పంటలకు నీళ్లు పెట్టేందుకు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లగా విద్యుత్ వైర్లు కత్తిరించి స్టాటర్లు, మోటర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు.

భూ ఆక్రమణలపై కఠిన చర్యలు

మాట్లాడుతున్న ఏసీపీ కిశోర్‌కుమార్

దామెర, అక్టోబర్ 3: భూ ఆక్రమణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ హెచ్చరించారు. గురువారం దామెర పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల ముస్త్యాలపల్లిలో జరిగిన భూ ఆక్రమణ యత్నం, వ్యవసాయ పరికరాల ధ్వంసం పూర్తి వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం 1981-82లో కొంత మంది పేదలకు సర్వేనంబర్ 255లోని 8.05 ఎకరాల భూమిని కేటాయించింది. చిలివేరు భిక్షపతి తండ్రి నర్సయ్యకు 2.04 ఎకరాలు, బండారి సుజాత తండ్రి ఐలయ్యకు 1.38ఎకరాలను కేటాయించింది. ఐలయ్య భూమిలో 1.21 ఎకరాలు ఎస్సారెస్పీ కెనాల్‌లో వెళ్లగా, ఆయనకు ప్రభుత్వం రూ.2లక్షలు నష్టపరిహారంగా ఇచ్చి అవార్డు కాపీ అందజేసింది. కాగా, ఐలయ్య కూతురు బండారి సుజాత, కుటుంబ సభ్యులు కూసం పాపయ్య అనే వ్యక్తికి 17 గుంటలకు బదులుగా 25గుంటలు, పిల్లమారి పుష్పలతకు మరో 13 గుంటల భూమిని అక్రమంగా విక్రయించారు. 1989- 90లో ఇదే సర్వేనంబర్‌లో భూమి లేకున్నా తిరిగి 2.02ఎకరాల భూమిని పహాణీలో ఎక్కించుకుని ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారు. అలాగే, చిలివేరు నర్సయ్య కొడుకు భిక్షపతి భూమిలోకి వెళ్లి మోటర్‌ను బావిలో పడేసి పైపులను ధ్వంసం చేసి హద్దులను చేరిపివేయించి అతడిపై దాడి చేసి గాయపర్చారు. భిక్షపతి ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపి బండారి సుజాతతో పాటు వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

'అనుమతి లేని కాలనీకి కమ్యూనిటీ హాల్ స్థలం ఎక్కడిది?'

హనుమకొండ, అక్టోబర్ 3 : లేఅవుట్ లేని కాలనీకి కమ్యూనిటీ హాల్ స్థలం ఎక్కడ ఉంటుందని శ్రీరామకృష్ణ సేవా సమితి ప్రెసిడెంట్ కటంగూరి సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం కేఎల్ఎన్‌రెడ్డి కాలనీలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌తరాలను తీర్చిదిద్దాలనే సంకల్పంతో శ్రీరామకృష్ణ సేవా సమితిని ఏర్పాటు చేసి ధ్యాన మందిరం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ స్థలం కాజేందుకు తమపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు ఈ కాలనీకి ఎప్పుడు వచ్చారో.. ఏం చేశారో తమకు తెలుసన్నారు. స్థలం గురించి తనకు అవసరం లేదు అన్న వీరారెడ్డి ఇప్పుడు నిరసన కార్యక్రమం చేపట్టడం బాధాకరమన్నారు. శ్రీరామ కృష్ణ సేవా సమితి జనరల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస స్వామి, కేవీ రావు, సూర్య, అంజనీదేవి, అనిత, పార్వతి పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ సంస్థలకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 3 : మైనార్టీలకు వివిధ రంగాల్లో వృత్తి శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ వృత్తిశిక్షణ సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమాధికారి ప్రేమకళ తెలిపారు. శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను 4వ తేదీలోగా సమర్పించాలని, వివరాలకు 73309 90322లో సంప్రదించాలని కోరారు.

డిజిటల్ కార్డు సర్వేను సద్వినియోగం చేసుకోండి

కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట, అక్టోబర్ 3 : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న డిజిటల్ కార్డు సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. 48వ డివిజన్ దర్గా కాజీపేట రామాలయం కాలనీలో గురువారం సర్వే పక్రియను ప్రారంభించారు. కలెక్టర్, గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ దరఖాస్తులను పూరించారు. అంతకు ముందు ఆర్డీవో రమేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వేర్వేరుగా మాట్లాడుతూ డిజిటల్ కార్డు రేషన్, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా తదితర సంక్షేమ పథకాలు పొందేందుకు ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పొందిన తర్వాత రేషన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎక్కడి నుంచైనా పొందొచ్చన్నారు. కార్పొరేటర్ షార్తాజ్ బేగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భావ్ సింగ్, మాజీ కార్పొరేటర్లు అబూబక్కర్, సుంచు అశోక్, కుమారస్వామి పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

సంచుల తయారీ యూనిట్ ప్రారంభం

హనుమకొండ : మల్లికాంబ మనో వికాస కేంద్రంలో ప్లాస్టిక్ రహిత సంచుల యూనిట్ కేంద్రాన్ని ఎమ్మెల్యే నాయిని ప్రారంభించారు. నిర్వాహకులు రామలీల, సదానందం, కల్యాణ్ పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో సీనియర్ అసిస్టెంట్ల బదిలీలు

హనుమకండ, అక్టోబర్ 3 : జిల్లాలోని రెవెన్యూ శాఖలో సీనియర్ అసిస్టెంట్లు 16 మందికి స్థాన చలనం కల్పిస్తూ కలెక్టర్ ప్రావీణ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు గిర్దావర్ రవీందర్‌రావును కలెక్టరేట్‌కు, నడికూడ అదనపు గిర్దావర్ హేమానాయక్‌ను వేలేరుకు, హనుమకొండ గిర్దావర్‌ను భీమదేవరపల్లికి, భీమదేవరపల్లి గిర్దావర్ నర్సింహా నాయక్‌ను పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిగా బదిలీ చేశారు. ఎల్కతుర్తి అదనపు గిర్దావర్ సుజన్ బాబును హనుమకొండ ఆర్‌డీవో ఆఫీసుకు, హనుమకొండ అదనపు గిర్దావర్ దశరథరాంరెడ్డిని అక్కడే మండల గిర్దావర్‌గా, పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జి భద్రయ్యను పరకాల తహసీల్దార్ ఆఫీస్ ఎన్నికల విభాగానికి, డీసీఎస్‌వో ఉద్యోగి హారికను ఆత్మకూరు అదనపు గిర్దావర్‌గా, డీసీఎస్‌వో పుడ్ ఇన్‌స్పెక్టర్ కృపావతిని వేలేరు అదనపు గిర్దావర్‌గా (కలెక్టరేట్‌లో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహణ), పరకాల ఆర్‌డీవో ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ రమేశ్‌ను శాయంపేట అదనపు గిర్దావర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. పరకాల ఆర్‌డీవో ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ సృజన్‌కుమార్‌ను నడికూడ అదనపు గిర్దావర్‌గా, హనుమకొండ ఆర్‌డీవో ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ భరత్‌చంద్రను ఎల్కతుర్తి అదనపు గిర్దావర్‌గా, పరకాల తహసీల్దార్ ఆఫీస్‌లో ఎన్నికల విభాగంలో పనిచేస్తున్న ఫరూక్ పాషాను ఆత్మకూరు గిర్దావర్‌గా, ఆత్మకూరు అదనపు గిర్దావర్ అన్నపూర్ణను డీసీఎస్‌వో పుడ్ ఇన్‌స్పెక్టర్‌గా, శాయంపేట గిర్దావర్ శరత్‌ను హనుమకొండ అదనపు గిర్దావర్‌గా, వేలేరు అదనపు గిర్దావర్ రంజిత్‌రెడ్డిని డీసీఎస్‌వో ఆఫీసుకు బదిలీ చేశారు.

పొలిటికల్ వీసీలు వద్దు.. అకడమిక్ వీసీలు కావాలి..

కేయూ సెర్చి కమిటీకి అకుట్ జనరల్ సెక్రటరీ ఇస్తారి లేఖ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 3 : రాజకీయ ప్రలోభాలకు లొంగని మంచి అకడమిక్ అనుభవం కలిగిన వారిని కేయూ వీసీగా నియమించాలని కేయూ సెర్చి కమిటీ సభ్యులైన జేఎన్టీయూ ప్రొఫెసర్ ఆవుల దామోదరం(కేయూ ఈసీ నామిని), జమ్మూ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సంజీవ్ జైన్(యూజీసీ నామినీ)ను అసోసియేషన్ ఆఫ్ కేయూ టీచర్స్(అకుట్) జనరల్ సెక్రటరీ మామిడాల ఇస్తారి ఈ మెయిల్ ద్వారా కోరారు. గతంలో వర్సిటీ పాలన పూర్తిగా అక్రమాలు, అవినీతితో జరిగిందని, వ్యక్తిగత కక్షలతో అధ్యాపకులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు, విద్యార్థులపై నిరంకుశ వైఖరిని ప్రదర్శించారని ఆరోపించారు. కేయూలో చదువుకునే గ్రామీణ, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను అర్థం చేసుకొని వారికి న్యాయం చేసే వారిని వీసీలుగా ఎంపిక చేయాలని కోరారు.

కాజీపేట-దాదర్ మధ్య స్పెషల్ రైళ్లు

కాజీపేట, అక్టోబర్ 3 : దసరా, దీపావళి పండుగల రద్దీని దృష్టిలో పెట్టుకుని కాజీపేట-దాదర్-కాజీపేట మధ్య 26 స్పెషల్ రైళ్లను నడుపుతున్నారు. ఈ స్పెషల్ రైలు కాజీపేట నుంచి అక్టోబర్ 16, 23, నవంబర్ 13, 20, 27 తేదీల్లో మధ్యాహ్నం 3 గంటలకు బయలు దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1.25 గంటలకు దాదర్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో దాదర్ నుంచి అక్టోబర్ 17, 24, నవంబర్ 14, 21, 28 తేదీల్లో బయలు దేరి మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు కాజీపేటకు చేరుకుంటుంది. అలాగే, కాజీపేట నుంచి 12, 19, 26, నవంబర్‌లో 2, 9, 16, 23, డిసెంబర్ 1న ఉదయం 11.30 గంటలకు బయలు దేరి మరుసటి రోజు 1.25గంటలకు దాదర్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో దాదర్ నుంచి అక్టోబర్ 13, 20, 27, నవంబర్ 3, 10, 24, 27, డిసెంబర్ 1న మధ్యాహ్నం 3.25 గంటలకు బయలు దేరి మరుసటి రోజు రాత్రి 9.30గంటలకు కాజీపేటకు చేరుకుంటుంది. 07195/07196 స్పెషల్ రైళ్లు జమ్మికుంట, పెద్దపల్లి, కరీంనగర్, లింగంపేట్, జగిత్యాల, మెట్‌పల్లి, ఆర్మూర్, నిజామాబాద్, బాసర, ధర్మాబాద్, ఉమ్మి, ముద్కేడ్, నాందేడ్, పూర్ణ, పర్బనీ, జాల్నా, ఔరంగాబాద్, నాగర్‌సోల్, మన్మాడ్, నాసిక్, కల్యాణ్ రైల్వే స్టేషన్లలో ఆగుతాయి. మరో సెక్షన్‌లో 07197/07198 స్పెషల్ రైళ్లు జమ్మికుంట, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, చంద్రాపూర్, భందక్, ఆదిలాబాద్, కిన్వట్, హిమాయత్‌నగర్, ముద్కేడ్, నాందేడ్, పూర్ణ, జాల్నా, ఔరంగాబాద్, నాగర్‌సోల్, మన్మాడ్, నాసిక్, కల్యాణ్ స్టేషన్లలో ఆగుతాయని రైల్వే అధికారులు తెలిపారు.

కేయూలో విద్యార్థి సంఘాల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 3 : కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. వర్సిటీ పరిపాలనా భవనం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న కేయూ పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. అర్హులందరికీ అడ్మిషన్లు ఇవ్వాలని మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడి చేరుకున్న రిజిస్ట్రార్‌ను విద్యార్థి నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వెంటనే వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

233 మంది సర్టిఫికెట్ల పరిశీలన

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 3 : డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతుంది. గురువారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో 1:3 ప్రకారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేశారు. గురువారం 233 మంది సర్టిఫికెట్లు పరిశీలించినట్లు డీఈవో వాసంతి తెలిపారు.

పీహెచ్‌సీని సందర్శించిన రాష్ట్ర అధికారి

ధర్మసాగర్, అక్టోబర్ 3 : ధర్మసాగర్ మండల ప్రాథమిక వైద్య కేంద్రాన్ని గురువారం రాష్ట్ర అధికారి డాక్టర్ హైమావతి సందర్శించారు. రోజు వారీగా హాస్పిటల్‌కు ఎంత మంది వైద్యం కోసం వస్తున్నారని డాక్టర్ గోపీనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో డెలివరీస్ అవుతున్నాయా, ఔట్‌పేషెంట్స్ ఎంత మంది వస్తున్నారు. ల్యాబ్ పరీక్షలు, పిల్లల టీకాలు, గర్భవతులకు నెలసరి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరుపై ఆరా తీశారు. పలు రికార్డులు, హాస్పిటల్ గదులను పరిశీలించారు. అదనపు డీఎంహెచ్‌వో మదన్‌మోహన్, రాజ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్లు రామ్మోహన్‌రావు, సులోచన, యూడీసీ రాధిక ఉన్నారు.

కల్వర్టు నిర్మించాలని ఎమ్మెల్యేకు ఏడుసార్లు వినతి

అయినా వినిపించుకోలేదని రాఘవేంద్రనగర్ ఫేస్-2 కాలనీవాసుల ఆవేదన

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 3 : గ్రేటర్ 58వ డివిజన్ హనుమకొండ రాఘవేంద్రనగర్ ఫేస్-2 కాలనీలో మురుగుకాల్వ నిర్మించి, అలాగే వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, కల్వర్టు నిర్మించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ఏడుసార్లు వినతి పత్రాన్ని అందజేసినట్లు కాలనీవాసులు గగ్గోలు పెట్టారు. గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ రాఘవేంద్రనగర్ ఫేజ్-2 రోడ్డు 2/ఏ నుంచి 2/ఎఫ్ వరకు కల్వర్టు, సీసీ రోడ్డు, ఇర